బతుకమ్మ రోడ్డులో చెత్త వేస్తే ఊరుకోం

● కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



రోడ్డుపై ఉన్న చెత్తను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, అధికారులు

కూకట్‌పల్లి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బతుకమ్మ రోడ్డులో చెత్త వేస్తే ఊరుకునేది లేదని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ హెచ్చరించారు. బుధవారం ఫతేనగర్ డివిజన్ బతుకమ్మ రోడ్డును శానిటేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. రోడ్డుపై చెత్త వేసే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని శానిటేషన్ అధికారులకు కార్పొరేటర్ సూచించారు. రోడ్డులో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

వరద నీటి కాలువను ఆక్రమించిన నిర్మాణ సంస్థపై ఫిర్యాదు

● క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్- కైతలాపూర్ మార్గంలోని కాముని, మైసమ్మ చెరువులను కలుపుతూ సాగే వరద కాలువను ఓ నిర్మాణ సంస్థ ఆక్రమించినట్టు హైడ్రా నిర్ధారించింది. కాలువలో పోసిన మట్టిని తొలగించిన హైడ్రా.. ఆక్రమించి చేపడుతున్న నిర్మాణాలు తొలగించాలని సదరు సంస్థకు సూచించింది. వరద కాలువను 17 మీటర్ల వెడల్పుతో, ఇరువైపులా తొమ్మిది మీటర్ల చొప్పున బఫర్ జోన్ విడిచిపెట్టకుండా నిబంధనలకు విరుద్ధంగా ఓ సంస్థ నిర్మాణాలు చేపట్టిందన్న స్థానికుల ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం క్షేత్రస్థాయిలో కమిషనర్ ఏవీ రంగనాథ్ పర్యటించారు. కాలువను మట్టితో నింపినట్లు గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు ప్రొక్లెయినర్లతో కాలువలో మట్టి తొలగించి నిర్మాణ సంస్థకు చెందిన స్థలంలో డంప్ చేశారు. కాలువను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆ సంస్థపై ఇరిగేషన్ అధికారులు కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అల్లాపూర్‌లో విద్యుత్ అధికారుల బస్తీబాట



న్యూ అల్లాపూర్ బస్తీల్లో బస్తీబాట నిర్వహిస్తున్న సీజీఎం పాండ్యనాయక్, అధికారులు

అల్లాపూర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా అల్లాపూర్ డివిజన్‌లో విద్యుత్ శాఖ అధికారులు స్థానికులతో కలిసి బుధవారం బస్తీల్లో పర్యటించారు. సీజీఎం పాండ్యనాయక్ ఉత్తర్వుల మేరకు విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రధానంగా లో-ఓల్టేజీ, విద్యుత్ ట్రిపింగ్, పాత లైన్ల మరమ్మతులు వంటి అంశాలపై చర్చ జరిగినట్లు విద్యుత్ శాఖ ఏఈ రాకేష్ గౌడ్ తెలిపారు. పర్యటనలో భాగంగా విద్యుత్ శాఖ అధికారులు స్థానికులతో ముఖాముఖి జరిపారు. ఈ సందర్భంగా సీజీఎం పాండ్యనాయక్ మాట్లాడుతూ.. ప్రతి వినియోగదారుని నాణ్యమైన విద్యుత్ సరఫరానే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఈ చంద్రశేఖర్, డీఈ శ్యాంకుమార్, ఏడీఈ కమలాకర్ పాల్గొన్నారు.

బ్రిడ్జిపై ఆగిపోయిన వాహనం.. భారీగా ట్రాఫిక్ జామ్

కూకట్‌పల్లి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ నుంచి బాలానగర్ వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జి చిన్నదిగా ఉండటంతో ప్రతిరోజూ ట్రాఫిక్ చిక్కులు వస్తూనే ఉంటాయి. వేలాది వాహనాలు ప్రయాణించే మార్గంలో వన్-వేలో ఒక్క వాహనం మించి మరో వాహనం వెళ్లలేని పరిస్థితి ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం బ్రిడ్జిపై టాటాఏస్ వాహనం రోడ్డునిలిచిపోవడంతో ఆ వాహనం వెనకున్న వాహనాలు పూర్తిగా ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని నిలిచిపోయిన వాహనాన్ని అక్కడి నుంచి తరలించినట్లు బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు తెలిపారు.

డబ్బుల విషయంలో గొడవ.. మహిళపై కత్తితో దాడి

హైదర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): డబ్బులు విషయంలో తలెత్తిన ఘర్షణలో ఓ వ్యక్తి మహిళపై దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-7లో మణిమాల(53) కిరాణా దుకాణం నడుపుతుంది. అదే కాలనీలో నివసించే రాజేష్‌రెడ్డి(48) వంటమాస్టర్‌గా పనిచేస్తున్నాడు. తరుచూ మణిమాల దుకాణానికి వెళ్తూ ఉండటంతో ఆమె రాజేష్‌రెడ్డికి అప్పుగా కిరాణా సరుకులు ఇస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం రాజేష్‌రెడ్డి షాప్ వద్దకు రాగా తమకు ఇవ్వాల్సిన రూ.7000 ఇవ్వాలని నిలదీసింది. అప్పుడు అక్కడి నుంచి వెళ్లిపోయిన రాజేష్‌రెడ్డి కాసేపటి తర్వాత ఆమె ఇంటికి వెళ్లి ఘర్షణకు దిగాడు. కత్తితో దాడి చేయడంతో మణిమాల గొంతుకు బలమైన గాయాలయ్యాయి. ఇద్దరి మధ్య పెనుగులాటలో రాజేష్‌రెడ్డి చేతికి సైతం గాయాలు కాగా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మణిమాలకు తాను వేరే వ్యక్తి నుంచి రూ.50వేలు ఇప్పించానని, అవి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో దాడి చేసినట్లు పోలీసులకు రాజేష్‌రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

పరిశోధనల్లో కంప్యూటర్ వ్యవస్థలు కీలకం

● ఇస్రో మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.పాండ్యన్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): అంతరిక్ష రంగ పరిశోధనల్లో కంప్యూటర్, కమ్యూనికేషన్ వ్యవస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయని ఇస్రో మాజీ డైరెక్టర్ ఎస్. పాండ్యన్ అన్నారు. వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కాలేజీలో 'కంప్యూటర్ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్' అభివృద్ధిపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పాండ్యన్ మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు ఆధునిక కంప్యూటింగ్ పరిజ్ఞానంతో అద్భుతమైన పరిష్కారాలు లభిస్తున్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో డిలే డిస్రప్షన్ టోలరెన్స్‌లో లాటెన్సీ, హై త్రూపుట్ వంటి అంశాలు కీలకమన్నారు. జీపీయూ ఆధారిత హెచ్‌పీ కంప్యూటింగ్ టెక్నాలజీని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇండో-ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ డైరెక్టర్ నితిన్‌సేథ్ మాట్లాడుతూ.. ఇండో-ఫ్రెంచ్ శాస్త్రీయ సహకారానికి అవరోధం లేకుండా మద్దతు లభిస్తోందని, ఈ రకమైన సదస్సులు నెట్‌వర్కింగ్‌కు గొప్ప అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. పరిశోధనల నైతికత, సమాజంపై ప్రభావం వంటి అంశాలను పరిశోధకులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. సదస్సుకు 24 దేశాల నుంచి 1,450 పరిశోధనా పత్రాలు అందగా, వాటిలో 100 పత్రాలను ఎంపిక చేసి రెండు వాల్యూమ్స్‌గా ప్రచురించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొ. సుప్రీతి, విజ్ఞానజ్యోతి కాలేజీ అధ్యక్షుడు సురేష్ దగ్గుబాటి, ప్రొ.రవి వడ్లమాని పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కల నెరవేరేనా?

● ఆశగా ఎదురుచూస్తున్న అమృత తండా వాసులు
● వరద ముంచెత్తడంతో పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న వైనం
● ఇళ్ల కేటాయింపు కోసం ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం



కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఉన్న అమృత తండా వాసులు



జడ్సీ అపూర్వ్ చౌహాన్‌తో సమావేశమైన ఎమ్మెల్యే, కార్పొరేటర్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం అమృత తండా వాసులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఫతేనగర్ డివిజన్ అమృత తండా ఇళ్లలోకి నీరు చేరింది. కట్టుబట్టలతో కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వచ్చారు. కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ నెల 5న జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను కలిశారు. కైత్లాపూర్‌లోని డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను అమృత తండా వాసులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రానికి ఎవరు వచ్చినా తమకు గూడు కావాలని గుంపులు గుంపులుగా ఒకే చోటకు చేరుతున్నారు. వర్షం పడిన ప్రతీసారి తండా నివాసితులకు నిద్రాహారాల ఉండవని చెబుతున్నారు. బస్తీవాసులు, కార్పొరేటర్‌తో కలిసి ఎమ్మెల్యే చేసిన సొంత ఇంటి ప్రయత్నం నెరవేరుతుందా లేదా అన్నది పునరావాస కేంద్రంలో చర్చించుకుంటున్నారు.

ఇళ్లు ఇచ్చినా తండాలోనే..

తండాలో నివసించే వారిలో కొందరికి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే డబుల్ బెడ్‌రూమ్స్ ఇచ్చినా తండాను ఖాళీ చేయడం లేదని పునరావాస కేంద్రంలో ఇండ్లు వచ్చిన వారితో గొడవ పడుతున్నారు. అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కేటాయించే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి తాండా వాసులకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. తొలుత ఇండ్లు వచ్చిన వారి ఆవాసాలను తండాలో కూల్చితే అక్కడ నుంచి సొంత ఇంటికి వెళ్తారని పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న మహిళలు చెబుతున్నారు. అలా కాకుండా ఇండ్లు వచ్చిన వారందరికీ మళ్లీ ఇస్తే ప్రభుత్వంపై భారం తప్ప పెద్దగా ప్రయోజనం ఉండదంటున్నారు. తాండాలో ఉండేవారికి డబుల్ బెడ్‌రూమ్స్ ఇచ్చినవారి జాబితా సేకరించి వారిని అక్కడికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు జీహెచ్ఎంసీ ఆహారం అందిస్తోంది. అరకొర వసతుల మధ్య స్నానాలు చేయడానికి మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సాధ్యమైనంత త్వరగా బస్తీలో మురుగు క్లీన్ చేయించడం, వారి గృహాలకు పంపించాల్సిన అవసరం ఉంది. అలాగే తండా చుట్టూ ఉన్న ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య విభాగం, ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. సాధ్యమైనంత త్వరగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ పథకం అమలు చేసి వారికి శాశ్వత పరిష్కారం చూపుతారని ప్రభుత్వంపై బాధితులు ఆశలు పెట్టుకున్నారు.

అజ్ఞాత వ్యక్తి ఈ మెయిల్

● జేఎన్‌టీయూ-జర్మన్ ఎంవోయూలపై అనుమానాలు
● రౌట్లింగన్ వర్సిటీకి గుర్తింపు లేదని ప్రచారం
● ఆందోళన చెందుతున్న జేఎన్‌టీయూ సిబ్బంది

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): జర్మన్ యూనివర్సిటీలతో ఇటీవల జేఎన్‌టీయూ కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలపై వర్సిటీ బోధన, బోధనేతర వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్కూల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ పేరుతో వర్సిటీలోని డైరెక్టర్లకు, ఆచార్యులకు అజ్ఞాత వ్యక్తి సుమారు 20 పేజీల సమాచారంతో ఈ మెయిల్స్ పంపడం తీవ్ర గందరగోళానికి కారణమైంది. జేఎన్‌టీయూ ఎంఓయూ కుదుర్చుకున్న రౌట్లింగన్ యూనివర్సిటీకి జర్మన్ ప్రభుత్వ గుర్తింపు లేదని, అది ఫేక్ యూనివర్సిటీ అని అజ్ఞాత వ్యక్తి పంపిన సమాచారంలో పేర్కొన్నారు. ఈ విషయమై నిజాలను తేల్చేందుకు ఆన్‌లైన్ మీటింగ్‌కు వర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌ను ఆహ్వానించినా ఆయన స్పందించలేదని లేఖలో రాశారు. కాగా, జర్మన్ యూనివర్సిటీలతో జేఎన్‌టీయూ ఎంవోయూలకు మధ్యవర్తిగా వ్యవహరించిన వంగపండు వెంకటరాజు స్పందిస్తూ.. తానంటే గిట్టని వ్యక్తులు కొందరు ఫేక్ ప్రచారాలకు పాల్పడుతున్నారని వివరణ ఇచ్చారు. ఫేక్ ఈ మెయిల్స్ పంపిన వారిని గుర్తించాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెంకటరాజు తెలిపారు. కాగా, రౌట్లింగన్ యూనివర్సిటీ ఎంవోయూ కోర్సుల్లో ఇప్పటికే 30 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, మిగిలిన ఖాళీల భర్తీకై ఈ నెల 12న స్పాట్ కౌన్సెలింగ్ జరగనుంది. ఈ సమయంలో ఇటువంటి మెయిల్స్ రావడం పట్ల వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. వర్సిటీ ఆచార్యులకు అజ్ఞాత వ్యక్తి పంపిన ఈ మెయిల్స్‌కు సంబంధించి జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అధికారికంగా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 41, వంకాయ 23, బెండకాయ 50, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 55, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 75, క్యారెట్ 43, గోబి పువ్వు 20, దొండకాయ 45, చిక్కుడుకాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 50, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ధర్నాలో ప్లకార్డు పట్టుకుని నిరసన తెలుపుతున్న తూము వేణు తదితరులు

'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే'

కూకట్‌పల్లి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని కూకట్‌పల్లి కాంగ్రెస్ బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల రిజర్వేషన్లపై ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందన్నారు.

బ్రీఫ్ కేసులో గంజాయి తరలింపు

● సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వద్ద స్మగ్లర్ పట్టివేత
● 14 కేజీల సరుకు స్వాధీనం



విలేకరులకు నిందితుడు సునీల్ నాయక్‌ను చూపుతున్న ఎక్సైజ్ బృందం సభ్యులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బ్రీఫ్ కేసులో గంజాయి పార్శిల్స్ పెట్టి దుస్తులు కప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్న స్మగ్లర్ కటకటాలపాలయ్యాడు. నిందితుడిని అరెస్టు చేసి 14 కేజీల గంజాయిని, బ్రీఫ్ కేసు, సెల్‌ఫోన్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం చిత్రపురికి చెందిన సునీల్ నాయక్ చదువు ఆపేసి ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్మగ్లర్‌గా మారాడు. ఒడిశాలోని ఓ సరఫరాదారుడి ద్వారా హైదరాబాద్‌లో కొంతమంది కస్టమర్స్‌తో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వారికి అవసరమైనప్పుడల్లా గంజాయిని కొని రెండు కేజీల చొప్పున ప్యాక్ చేసి బ్రీఫ్ కేసులో అమర్చుతాడు. వాటిపై దుస్తులు పెట్టి సిటీలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు బయలుదేరుతాడు. సికింద్రాబాద్‌కు చేరుకొని గుట్టుగా కస్టమర్స్‌కు విక్రయించి డబ్బు తీసుకొని వెళ్లిపోతుంటాడు. బుధవారం కూడా కోణార్క్ రైలు నుంచి బ్రీఫ్ కేసుతో సికింద్రాబాద్‌లో దిగి వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సౌజన్య బృందం రంగంలోకి దిగి అతడిని పట్టుకుంది. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. దాని విలువ మార్కెట్లో రూ. 7లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.

మరో కేసులో 400 గ్రాములు..

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న మరో స్మగ్లర్ జుర్రు ప్రవీణ్‌ను సైతం బృందం పట్టుకున్నారు. అతని వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సహకరించిన జాటోత్ అనిల్‌పై కూడా కేసు నమోదు చేశారు. వారిని, సరుకును సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి



గుడ్డేటి వేణు (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందాడు. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడ్డేటి వేణు (25) అడ్డగుట్ట సొసైటీలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటూ యూనికార్న్ కన్సల్టెన్సీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ నెల 5న రాత్రి 11 గంటల సమయంలో హెచ్ఎంటీ శాతవాహననగర్‌లోని కిడ్స్ పార్కు వద్ద కరెంట్ షాక్ తగిలిందని అతని తండ్రి ఆంజనేయులుకు ముజీర్ సమాచారం ఇచ్చాడు. సీపీఆర్ చేసి చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మంగళవారం మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వేణుకు కరెంట్ షాక్ తగిలిన సమయంలో ఓ అమ్మాయితో మాట్లాడుతున్నట్లు తెలిసింది. ప్రమాదవశాత్తు జరిగిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగలి సరిత (37) ఇళ్లలో పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. సోమవారం ఉదయం 8 గంటల సమయంలో సరిత సంగీత్‌నగర్‌లోని తన ఇంట్లో మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. బాన్సువాడకు చెందిన మహిళగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లు ఖాళీ చేసే ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

రాయదుర్గం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఓ ఇంటి వివాదంలో ఇరువర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ రణరంగంగా మారింది. గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఓ ఇంటిని ఖాళీ చేయించేందుకు ఓ వర్గం ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడంతో స్థానికులు ఇంట్లో ఉన్నవారికి మద్దతుగా నిలిచి ఎదురుదాడి చేయడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆ ప్రాంతం రణరంగంగా మారింది. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి అంజయ్యనగరలోని నగర సంఘం కార్యాలయం సమీపంలో 130/136లో ఇంట్లో రామకృష్ణ నివసిస్తూ టైలర్‌గా పనిచేస్తున్నాడు. కాగా యాసీన్ అనే వ్యక్తి బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో సుమారు 30 మందితో అక్కడికి వచ్చి రామకృష్ణ ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించే ప్రయత్నం చేశాడు. ఇదంతా గమనించిన బస్తీవాసులు రామకృష్ణకు మద్దతుగా నిలిచి యాసీన్‌తో పాటు వచ్చిన రౌడీలతో గొడవకు దిగారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. తమప్రాథమిక సమాచారంలో ఇంటికి సంబంధించిన పత్రాలు ఒక వర్గం వారికి చెందిన వారిపేరుమీద ఉన్నాయని, మరోవర్గం వారు పొజిషన్‌లో ఉన్నట్లు తెలిసిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇంటికి సంబంధించిన పూర్తి హక్కులు ఎవరికి ఉన్నాయో దర్యాప్తులో తేలనుందని ఆయన వెల్లడించారు.

సిద్ధగురు రమణానంద మహర్షిపై అనుచిత వ్యాఖ్యలు

యూట్యూబర్‌ను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

భువనగిరి రూరల్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): సిద్ధగురు రమణానంద మహర్షిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూ ట్యూబర్‌ను పోలీసులు బుధవారం కోర్టులో హాజరుపర్చారు. భువనగిరి రూరల్ సీఐ ఎన్.చంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి శివారులోని శివశక్తి శిర్డీ సాయి అనుగ్రహ పీఠం నిర్వాహకుడు సిద్ధగురు రమణానంద మహర్షిపై కూకట్‌పల్లికి చెందిన ఫిలిమ్ జర్నలిస్టు దాసరి విజ్ఞాన్ యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో అనుచిత వ్యాఖ్యలు చేశారని భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయి. శివశక్తి శిర్డీసాయి అనుగ్రహ పీఠం జాయింట్ సెక్రటరీ వంకాయల బలరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు యూట్యూబర్‌ను అదుపులోకి తీసుకుని భువనగిరి కోర్టులో హాజరుపెట్టినట్లు సీఐ తెలిపారు.



వివేకానందనగర్‌లో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

ప్రొ. జయశంకర్‌కు ఘన నివాళి



మూసాపేటలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్



కేపీహెచ్‌బీలో నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు జనగాం సురేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి తదితరులు

హైదర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ప్రొ. జయశంకర్ జయంతి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్‌లో ఆయన విగ్రహానికి కార్పొరేటర్ రోజాదేవి నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావు జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగా నిలిచిన జయశంకర్ చూపిన మార్గంలోనే కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు.

మూసాపేటలో..

కూకట్‌పల్లి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటాలు మరువలేనివని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మూసాపేటలో ఉన్న ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బండి రమేశ్ మాట్లాడుతూ.. తెలంగాణ భావజాల వ్యాప్తికి తన జీవితం ధారపోశారని, మలిదశ ఉద్యమంలో రథసారథిగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు.

అజ్ఞాత వ్యక్తి ఈ-మెయిల్

- జేఎన్‌టీయూ-జర్మన్ ఎంవోయూలపై అనుమానాలు
- రౌట్లింగన్ వర్సిటీకి గుర్తింపు లేదని ప్రచారం
- ఆందోళన చెందుతున్న జేఎన్‌టీయూ సిబ్బంది

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): జర్మన్ యూనివర్సిటీలతో ఇటీవల జేఎన్‌టీయూ కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలపై వర్సిటీ బోధన, బోధనేతర వర్గాల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్కూల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ పేరుతో వర్సిటీలోని డైరెక్టర్లకు, ఆచార్యులకు అజ్ఞాత వ్యక్తి సుమారు 20 పేజీల సమాచారంతో ఈ మెయిల్స్ పంపడం తీవ్ర గందరగోళానికి కారణమైంది. జేఎన్‌టీయూ ఎంఓయూ కుదుర్చుకున్న రౌట్లింగన్ యూనివర్సిటీకి జర్మన్ ప్రభుత్వ గుర్తింపు లేదని, అది ఫేక్ యూనివర్సిటీ అని అజ్ఞాత వ్యక్తి పంపిన సమాచారంలో పేర్కొన్నారు. ఈ విషయమై నిజాలను తేల్చేందుకు ఆన్‌లైన్ మీటింగ్‌కు వర్సిటీ వైస్‌చాన్స్‌లర్‌ను ఆహ్వానించినా ఆయన స్పందించలేదని లేఖలో రాశారు. కాగా, జర్మన్ యూనివర్సిటీలతో జేఎన్‌టీయూ ఎంవోయూలకు మధ్యవర్తిగా వ్యవహరించిన వంగపండు వెంకటరాజు స్పందిస్తూ.. తానంటే గిట్టని వ్యక్తులు కొందరు ఫేక్ ప్రచారాలకు పాల్పడుతున్నారని వివరణ ఇచ్చారు. ఫేక్ ఈ మెయిల్స్ పంపిన వారిని గుర్తించాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెంకటరాజు తెలిపారు. కాగా, రౌట్లింగన్ యూనివర్సిటీ ఎంవోయూ కోర్సుల్లో ఇప్పటికే 30 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోగా, మిగిలిన ఖాళీల భర్తీకై ఈ నెల 12న స్పాట్ కౌన్సెలింగ్ జరగనుంది. ఈ సమయంలో ఇటువంటి మెయిల్స్ రావడం పట్ల వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. అయితే వర్సిటీ ఆచార్యులకు అజ్ఞాత వ్యక్తి పంపిన ఈ మెయిల్స్‌కు సంబంధించి జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు అధికారికంగా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు.

డబ్బుల విషయంలో గొడవ.. మహిళపై కత్తితో దాడి



చికిత్స పొందుతున్న మణిమాల

హైదర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): డబ్బులు విషయంలో తలెత్తిన ఘర్షణలో ఓ వ్యక్తి మహిళపై దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-7లో మణిమాల(53) కిరాణా దుకాణం నడుపుతుంది. అదే కాలనీలో నివసించే రాజేష్‌రెడ్డి(48) వంటమాస్టర్‌గా పని చేస్తున్నాడు. తరచూ మణిమాల దుకాణానికి వెళ్తూ ఉండటంతో ఆమె రాజేష్‌రెడ్డికి అప్పుగా కిరాణా సరుకులు ఇస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం రాజేష్‌రెడ్డి షాప్ వద్దకు రాగా తమకు ఇవ్వాల్సిన రూ.7000 ఇవ్వాలని నిలదీసింది. అప్పుడు అక్కడి నుంచి వెళ్లిపోయిన రాజేష్‌రెడ్డి కాసేపటి తర్వాత ఆమె ఇంటికి వెళ్లి ఘర్షణకు దిగాడు. కత్తితో దాడి చేయడంతో మణిమాల గొంతుకు బలమైన గాయాలయ్యాయి. ఇద్దరి మధ్య పెనుగులాటలో రాజేష్‌రెడ్డి చేతికి సైతం గాయాలు కాగా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మణిమాలకు తాను వేరే వ్యక్తి నుంచి రూ.50వేలు ఇప్పించానని, అవి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో దాడి చేసినట్లు పోలీసులకు రాజేష్‌రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జ్ఞాన సరస్వతి ఆలయంలో తిరునక్షత్ర పూజలు



పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన సరస్వతీ అమ్మవారు

ఖైల్‌కాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): విద్యాదేవిగా పూజలందుకుంటున్న జ్ఞాన సరస్వతీ అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా బుధవారం విశేష పూజలు జరిగాయి. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర-యోగేశ్వర స్వామి దేవస్థానంలో గల సరస్వతి అమ్మవారికి ఉపాలయంలో బుధవారం మూల నక్షత్రం సందర్భంగా నిత్యపూజలు, విశేష అభిషేకం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మేధాసూక్తి హోమం, విశేష అర్చనలు జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం నిత్యపూజతో పాటు అమ్మవారికి విశేష అర్చనలు, సహస్రనామార్చన జరిగాయి.

ఫలహారం బండి ఊరేగింపు



ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీలో జోగిని నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ ఫలహారబండి ఊరేగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు.

- హైదర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి)

పవిత్రోత్సవాలు

నేటి నుంచి శ్రీవారి ఆలయంలో

- భీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో భారీ ఏర్పాట్లు
- నాలుగు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- భారీ సంఖ్యలో తరలిరానున్న భక్తులు



ఖైల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం

ఖైల్‌కాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): నిత్య కల్యాణం.. పచ్చతోరణంతో విరాజిల్లుతూ ఏడాది పొడవునా ఉత్సవాలు జరుపుకుంటున్న బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో నాలుగు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. వైఖానస ఆగమశాస్త్రాను సారంగా స్వామివారి ఆలయంలో జరిగే నిత్యోత్సవం, పక్షోత్సవం, మాసోత్సవం, ఏడాదిలో స్వామివారికి జరిగే కైంకర్యాలలో దోష నివృత్తి, కాల దోషం, దృష్టి దోష నివృత్తికై శ్రీనివాసుని ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా గురువారం నుంచి శ్రీనివాసుడికి పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు.

ప్రతిరోజూ విశేష హోమాలు, పూజలు



స్వామివారి మూల విగ్రహం

గురువారం నిత్యపూజలతో పాటు అభిషేక తిరుమంజనం, స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. విష్వక్సేన పూజ, పుణ్యావహచనం, అఖండ దీపారాధన, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, వాస్తుపూజ, అగ్నిప్రతిష్ఠాపనం, యాగశాలలో వాస్తు హోమం, పవిత్ర శుద్ధి, చదుర్వేద పారాయణం జరుగుతాయి. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, మహాలక్ష్మీఅమ్మవారికి విశేష పూజలు నిర్వహించనున్నారు. నిత్యపూజలు, యాగశాలలో నవగ్రహ హోమం, పవిత్ర అభిమంత్రణం, పవిత్రార్చన, సాయంత్రం పద్మావతి అమ్మవారికి నిత్యహోమం, ప్రధాన కుంభ ఆవాహన, మహాశాంతి హోమం, హనుమత్‌వాహన సేవతో పాటు విశేష పూజలు జరుగుతాయి. శనివారం శ్రావణ పౌర్ణమి, విఖనస జయంతి, హయగ్రీవ జయంతి, వెంకటేశ్వరస్వామికి మహా అభిషేకం జరుగుతాయి. అష్టకలశన్నపనం, లక్షతులసి, ప్రధాన హోమాలు జరుగుతాయి. కేవలం ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే స్వామివారు పవిత్ర ధారణలో దర్శనమిస్తారు. సాయంత్రం గరుడోత్సవం, స్వామివారి దివ్యకల్యాణం, పారమాత్మిక హోమం, చతుర్వేద స్వస్తి శాంతి హోమాలు జరుగుతాయి. ఆదివారం వెంకటేశ్వర స్వామికి పవిత్ర విసర్జన, ప్రధాన హోమం, పవిత్ర తీర్థం, నీరాజనం, అన్నసమారాధనలతో ఉత్సవాలు ముగుస్తాయి.

పవిత్రోత్సవాలకు ఎంతో విశిష్టత

ఏడాదికోమారు జరిగే పవిత్రోత్సవాలకు విశిష్టత ఉంది. ఉత్సవంలో ఉపయోగించే పవిత్రమాలలను పట్టు, నార దారాలతో తయారు చేస్తారు. ఓం నమో నారాయణాయ అనే మూల మంత్రాన్ని జపిస్తూ 108 ముడులు వేసి తయారు చేస్తారు. వాటిని ఆచార్యముఖేన సుగంధ లేపనాలతో అగ్నిశుద్ధి చేసి నక్షత్ర మండపంలో మూలమంత్రాలతో స్థాపన చేసి అధివాస హోమాలను నిర్వహిస్తారు. అలాంటి పవిత్రాలను ధృవ, కౌతిక, ఉత్సవ, బేరములకు, దేవాలయ శిఖరాలకు, ధ్వజస్తంభాలకు ధారణ చేసి మూల మంత్రహోమాలను చేస్తారు. దీంతో ఆలయంలో సంప్రోక్షణ జరుగుతుంది. 9వ తేదీన శ్రవణ నక్షత్రం నాడు అతి పవిత్రమైన కార్యం జరుగుతుంది. ఏడాదిలో ఒక్క రోజు మాత్రమే స్వామివారు పవిత్రధారణలతో దర్శనమిస్తారు. - రామకృష్ణమాచార్యులు, ఆలయ ప్రధాన అర్చకుడు



ముంపు సమస్యకు త్వరలో పరిష్కారం

- ఎమ్మెల్యే గాంధీ



డోయిన్స్‌కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ డోయిన్స్‌కాలనీలో ముంపు సమస్య పరిష్కారం కోసం త్వరలో వరదనీటి కాల్వ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం కాలనీ సంక్షేమ సంఘం అభ్యర్థన మేరకు డోయిన్స్‌కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ముంపు సమస్య తీవ్రంగా ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా వరదనీటి కాల్వలను సిద్ధం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ పనులు పూర్తయితే ముంపు సమస్య ఉండదన్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కాలనీకి పైనుంచి వచ్చే వరద నీటి కాల్వను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఈఈ శిరీష, డీఈ ఆనంద్, నాయకులు రాజుయాదవ్, శ్రీనివాస్, లింగారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రకాశ్, రామకృష్ణ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ..

కొండాపూర్ డివిజన్ ప్రేంనగర్ బి-బ్లాక్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో నూతనంగా చేపట్టబోయే నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయంలో భక్తుల కోసం అన్ని వసతులు కల్పిస్తామన్నారు. త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డితో గడ్డం జంగయ్య తదితరులు

సమస్యలు పరిష్కరించాలి

రాయదుర్గం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలో గడ్డం జంగయ్య ఆధ్వర్యంలో కాలనీవాసులు సీఎం రేవంత్‌రెడ్డిని, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాలనీలో రిజిస్ట్రేషన్లు, మౌలిక వసతులపై వినతిపత్రం అందజేశారు.

కొండాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడిగా సాయికుమార్

గచ్చిబౌలి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడిగా గుమ్మడి సాయికుమార్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. బీజేపీ, బీజేవైఎం సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

ఇల్లు ఖాళీ చేసే ప్రయత్నంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

రాయదుర్గం, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): ఓ ఇంటి వివాదంలో ఇరువర్గాల మధ్య తలెత్తిన ఘర్షణ రణరంగంగా మారింది. గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఓ ఇంటిని ఖాళీ చేయించేందుకు ఓ వర్గం ఇంట్లో ఉన్న వారిపై దాడి చేయడంతో స్థానికులు ఇంట్లో ఉన్నవారికి మద్దతుగా నిలిచి ఎదురుదాడి చేయడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఆ ప్రాంతం రణరంగంగా మారింది. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి అంజయ్యనగర్‌లోని నగర సంఘం కార్యాలయం సమీపంలో 130/136లో ఇంట్లో రామకృష్ణ నివసిస్తూ టైలర్‌గా పనిచేస్తున్నాడు. కాగా యాసీన్ అనే వ్యక్తి బుధవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో సుమారు 30 మందితో అక్కడికి వచ్చి రామకృష్ణ ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించే ప్రయత్నం చేశాడు. ఇదంతా గమనించిన బస్తీవాసులు రామకృష్ణకు మద్దతుగా నిలిచి యాసీన్‌తో పాటు వచ్చిన రౌడీలతో గొడవకు దిగారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో చుట్టుపక్కల వారు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. తమప్రాథమిక సమాచారంలో ఇంటికి సంబంధించిన పత్రాలు ఒక వర్గం వారికి చెందిన వారిపేరు మీద ఉన్నాయని, మరోవర్గం వారు పొజిషన్‌లో ఉన్నట్లు తెలిసిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇంటికి సంబంధించిన పూర్తి హక్కులు ఎవరికి ఉన్నాయో దర్యాప్తులో తేలనుందని ఆయన వెల్లడించారు.

పరిశోధనల్లో కంప్యూటర్ వ్యవస్థలు కీలకం

- ఇస్రో మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.పాండ్యన్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): అంతరిక్ష రంగ పరిశోధనల్లో కంప్యూటర్, కమ్యూనికేషన్ వ్యవస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయని ఇస్రో మాజీ డైరెక్టర్ ఎస్. పాండ్యన్ అన్నారు. వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కాలేజీలో 'కంప్యూటర్ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్' అభివృద్ధిపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పాండ్యన్ మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు ఆధునిక కంప్యూటింగ్ పరిజ్ఞానంతో అద్భుతమైన పరిష్కారాలు లభిస్తున్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో డిలే డిస్రప్షన్ టోలరెన్స్‌లో లాటెన్సీ, హై త్రూపుట్ వంటి అంశాలు కీలకమన్నారు. జీపీయూ ఆధారిత హెవీ కంప్యూటింగ్ టెక్నాలజీని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇండో-ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ డైరెక్టర్ నితిన్‌సేథ్ మాట్లాడుతూ.. ఇండో-ఫ్రెంచ్ శాస్త్రీయ సహకారానికి అవరోధం లేకుండా మద్దతు లభిస్తోందని, ఈ రకమైన సదస్సులు నెట్‌వర్కింగ్‌కు గొప్ప అవకాశాలను కల్పిస్తున్నాయన్నారు. పరిశోధనల నైతికత, సమాజంపై ప్రభావం వంటి అంశాలను పరిశోధకులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. సదస్సుకు 24 దేశాల నుంచి 1,450 పరిశోధనా పత్రాలు అందగా, వాటిలో 100 పత్రాలను ఎంపిక చేసి రెండు వాల్యూమ్స్‌గా ప్రచురించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు. జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ సుప్రీతి, విజ్ఞానజ్యోతి కాలేజీ అధ్యక్షుడు సురేష్ దగ్గుబాటి, ప్రొఫెసర్ రవి వడ్లమాని పాల్గొన్నారు.

బ్రీఫ్ కేసులో గంజాయి తరలింపు

- సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వద్ద స్మగ్లర్ పట్టివేత
- 14 కేజీల సరుకు స్వాధీనం



నిందితుడు సునీల్‌నాయక్‌తో ఎక్సైజ్ బృందం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బ్రీఫ్ కేసులో గంజాయి పార్శిల్స్ పెట్టి దుస్తులు కప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్న స్మగ్లర్ కటకటాలపాలయ్యాడు. నిందితుడిని అరెస్టు చేసి 14 కేజీల గంజాయిని, బ్రీఫ్ కేసు, సెల్‌ఫోన్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం చిత్రపురికి చెందిన సునీల్ నాయక్ చదువు ఆపేసి ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్మగ్లర్‌గా మారాడు. ఒడిశాలోని ఓ సరఫరాదారుడి ద్వారా హైదరాబాద్‌లో కొంతమంది కస్టమర్స్‌తో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వారికి అవసరమైనప్పుడల్లా గంజాయిని కొని రెండు కేజీల చొప్పున ప్యాక్ చేసి బ్రీఫ్ కేసులో అమర్చుతాడు. వాటిపై దుస్తులు పెట్టి సిటీలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు బయలుదేరుతాడు. సికింద్రాబాద్‌కు చేరుకొని గుట్టుగా కస్టమర్స్‌కు విక్రయించి డబ్బు తీసుకొని వెళ్లిపోతుంటాడు. బుధవారం కూడా కోణార్క్ రైలు నుంచి బ్రీఫ్ కేసుతో సికింద్రాబాద్‌లో దిగి వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సౌజన్య బృందం రంగంలోకి దిగి అతడిని పట్టుకుంది. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. దాని విలువ మార్కెట్లో రూ. 7లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.

మరో కేసులో 400 గ్రాములు..

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న మరో స్మగ్లర్ జుర్రు ప్రవీణ్‌ను పట్టుకున్నారు. అతని వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సహకరించిన జాటోత్ అనిల్‌పైనా కేసు నమోదు చేశారు. వారిని, సరుకును సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.



జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తదితరులు



వివేకానందనగర్‌లో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తదితరులు



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు తదితరులు

ప్రొ. జయశంకర్‌కు ఘన నివాళి

గచ్చిబౌలి, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో లింగంపల్లి చౌరస్తాలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాధనకు ఆయన అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో యువత నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు సత్యనారాయణ, రాములు, శ్రీధర్ యాదవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీలో..

హైదర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): డాక్టర్ జయశంకర్ జయంతి సందర్భంగా వివేకానందనగర్ డివిజన్‌లో ఆయన విగ్రహానికి కార్పొరేటర్ రోజాదేవి నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్‌రావు జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఆత్మగా నిలిచిన జయశంకర్ చూపిన మార్గంలోనే కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు.

భారతీనగర్‌లో..

ఖైల్‌కాలనీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటంసాగించిన సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్‌ను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా డివిజన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వెనుకబడిన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి అలుపెరుగని పోరాటం సాగించారన్నారు. మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్, నాయకులు యాదగిరిరెడ్డి, నారాయణరెడ్డి, నరసింహ, గౌస్, రాణి, నిర్మల, కుత్బుద్దీన్, జైపాల్, వెంకటరెడ్డి, నరేష్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న విద్యుత్‌నగర్ కాలనీ సొసైటీ డైరెక్టర్లు

విద్యుత్‌నగర్ కాలనీలో..

ఎంఐజీకాలనీ విద్యుత్‌నగర్‌లోని జయశంకర్ విగ్రహానికి కాలనీ సొసైటీ డైరెక్టర్లు నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీం, ఉపాధ్యక్షుడు జీజేఎం చారి, కార్యదర్శి వి.రెడ్డి ఈశ్వర్, కోశాధికారి యూసఫ్, డైరెక్టర్లు వెంకటయ్య, జోసఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఖాజాగూడలో జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తదితరులు



సదస్సులో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

పరిశోధనల్లో 'కంప్యూటర్, కమ్యూనికేషన్' కీలకం

- ఇస్రో మాజీ డైరెక్టర్ డాక్టర్ పాండ్యన్
- వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి కాలేజీలో అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట, హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): అంతరిక్ష రంగ పరిశోధనల్లో కంప్యూటర్, కమ్యూనికేషన్ వ్యవస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయని ఇస్రో మాజీ డైరెక్టర్ ఎస్. పాండ్యన్ అన్నారు. వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇంజినీరింగ్ కాలేజీలో 'కంప్యూటర్ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్' అభివృద్ధిపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. వివిధ రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు ఆధునిక కంప్యూటింగ్ పరిజ్ఞానంతో అద్భుతమైన పరిష్కారాలు లభిస్తున్నాయన్నారు. అంతరిక్ష పరిశోధనలో డిలే డిస్రప్షన్ టోలరెన్స్‌లో లాటెన్సీ, హై త్రూపుట్ వంటి అంశాలు కీలకమని తెలిపారు. ఇండో-ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ప్రొమోషన్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ డైరెక్టర్ నితిన్ సేథ్ మాట్లాడుతూ.. ఇండో-ఫ్రెంచ్ శాస్త్రీయ సహకారానికి అవరోధం లేకుండా మద్దతు లభిస్తోందన్నారు. సదస్సుకు 24 దేశాల నుంచి 1,450 పరిశోధనా పత్రాలు అందగా, అందులో 100 ఎంపిక చేసి రెండు వాల్యూమ్స్‌గా ప్రచురించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ సుప్రీతి, విజ్ఞానజ్యోతి కాలేజీ అధ్యక్షుడు సురేష్ దగ్గుబాటి, ప్రొఫెసర్ రవి వడ్లమాని తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరాంజనేయ ఆలయ వార్షికోత్సవం



ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వరకాలనీ ఈస్ట్‌లోని సంకట విమోచన వీరాంజనేయ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరయ్యారు. అలాగే బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన హోమంలో పాల్గొన్నారు. పూజల్లో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, ట్రెజరర్ వెంకటరెడ్డి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సమయ్య, శంకర్, రామచందర్, ఓబయ్య, గంగాధర్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో కూన శ్రీశైలంగౌడ్



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకు సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ బుధవారం నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, ఇతర నాయకులు.
- షాపూర్‌నగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి):

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు

- మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరాచారి

దుండిగల్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ బుధవారం ఢిల్లీలో చేస్తున్న ధర్నా బీసీలకు వ్యతిరేకంగా ముస్లింలకు అనుకూలంగా చేస్తున్న కార్యక్రమంలా ఉందని మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దుండిగల్ విఘ్నేశ్వరాచారి పేర్కొన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కల్పిస్తామని గతంలో కామారెడ్డిలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కుతోందని ఓ ప్రకటనలో ఆయన ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం, ఓబీసీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తోందని విఘ్నేశ్వరాచారి స్పష్టం చేశారు.

బ్రీఫ్ కేసులో గంజాయి తరలింపు

- సికింద్రాబాద్ వెస్ట్ మెట్రోస్టేషన్ వద్ద స్మగ్లర్ పట్టివేత
- 14 కేజీల సరుకు స్వాధీనం




నిందితుడిని మీడియాకు చూపిస్తున్న ఎక్సైజ్ అధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): బ్రీఫ్ కేసులో గంజాయి పార్శిల్స్ పెట్టి దుస్తులు కప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్న స్మగ్లర్ కటకటాలపాలయ్యాడు. నిందితుడిని అరెస్టు చేసి 14 కేజీల గంజాయిని, బ్రీఫ్ కేసు, సెల్‌ఫోన్‌ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం చిత్రపురికి చెందిన సునీల్ నాయక్ చదువు ఆపేసి ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో స్మగ్లర్‌గా మారాడు. ఒడిశాలోని ఓ సరఫరాదారుడి ద్వారా హైదరాబాద్‌లో కొంత మంది కస్టమర్స్‌తో నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. వారికి అవసరమైనప్పుడల్లా గంజాయిని కొని రెండు కేజీల చొప్పున ప్యాక్ చేసి బ్రీఫ్ కేసులో అమర్చుతాడు. వాటిపై దుస్తులు పెట్టి సిటీలో ఉద్యోగానికి వెళ్తున్నట్లు బయలుదేరుతాడు. సికింద్రాబాద్‌కు చేరుకొని గుట్టుగా కస్టమర్స్‌కు విక్రయించి డబ్బు తీసుకొని వెళ్లిపోతుంటాడు.బుధవారం కూడా కోణార్క్ రైలు నుంచి బ్రీఫ్ కేసుతో సికింద్రాబాద్‌లో దిగి వెస్ట్ మెట్రో స్టేషన్ వద్ద కస్టమర్స్ కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సౌజన్య బృందం రంగంలోకి దిగి అతడిని పట్టుకుంది. 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుంది. దాని విలువ మార్కెట్లో రూ. 7లక్షలు ఉంటుందని పేర్కొన్నారు.

- **మరో కేసులో 400 గ్రాములు..**

సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న మరో స్మగ్లర్ జుర్రు ప్రవీణ్‌ను సైతం బృందం పట్టుకున్నారు. అతని వద్ద 400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి సహకరించిన జాటోత్ అనిల్‌పై కూడా కేసు నమోదు చేశారు. వారిని, సరుకును సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

దుర్గంధభరితంగా బతుకమ్మకుంట



బతుకమ్మకుంటలో పేరుకుపోయిన చెత్తాచెదారం

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్ వెన్నెలగడ్డ చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బతుకమ్మకుంట చెత్తాచెదారంతో నిండి దుర్గంధభరితంగా మారింది. గత 3,4 నెలలుగా చెత్త పేరుకుపోవడంతో నీరు ఆకుపచ్చగా మారి దోమలు, ఈగలకు కుంట ఆవాసంగా మారిందని స్థానికులు చెప్తున్నారు. విజృంభిస్తున్న దోమలతో అనారోగ్యం పాలవుతున్నామని సమీపంలోని ఇళ్లవారు, ఇక్కడి ఆలయానికి వచ్చే భక్తులు వాపోతున్నారు. అధికారులు స్పందించి బతుకమ్మకుంటలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు కంపుకొడుతున్న నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



వివేకానందనగర్‌లో తీగలపై వేలాడుతున్న విద్యుత్ స్తంభం



శ్రీనివాస్‌నగర్‌లో పక్కకు ఒరిగిన స్తంభం



ఎంఎఫ్ హోటల్ నుంచి రోడామిస్త్రీనగర్‌కు వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న స్తంభం



రోడామిస్త్రీనగర్‌లో ఓ ఇంటిపైకి ఒరిగిన స్తంభం

భారీ గాలులు వీస్తే కూలిపోవుడే!

- పక్కకు ఒరిగి.. తీగల ఆధారంతో నిలబడి..
- చింతల్ డివిజన్‌లో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు
- పట్టించుకోని విద్యుత్ అధికారులు
- కొత్తవి నాటాలని స్థానికుల విజ్ఞప్తి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతుంది. చింతల్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం నాటిన విద్యుత్ స్తంభాలు పక్కకు వంగిపోయి ప్రమాదకరంగా ఉన్నాయి. వర్షాకాలం కావడంతో భారీ గాలులు వీచినప్పుడు ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా అధికారులు నివారణ చర్యలు చేపట్టకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని డివిజన్‌వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్తంభాలు ఎప్పుడు కూలిపోయి తమ ప్రాణాల మీదికి వస్తుందోనని పలు బస్తీల ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అంతర్గత రహదారుల్లో వంగిపోయి కేవలం విద్యుత్ తీగల ఆధారంగా నిలబడిన స్తంభాలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని ఆయా కాలనీల ప్రజలు విద్యుత్ అధికారులను వేడుకుంటున్నారు.

ఇక్కడ ప్రమాదకరంగా..

- చింతల్ డివిజన్ వివేకానందనగర్‌లోని స్వామివివేకానంద విగ్రహం వద్ద చౌరస్తాలో కేవలం తీగల ఆధారంగా స్తంభం నిలబడి ఉంది.
- శ్రీనివాస్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోడ్ నంబర్ 8 వద్ద రోడ్డుపైకి స్తంభం ఒరిగిపోయి ఉంది.
- శ్రీనివాస్‌నగర్ నుంచి రోడామిస్త్రీనగర్ వెళ్లే రోడ్డులోని ఎంఎఫ్ హోటల్ వద్ద తీగల ఆధారంగా స్తంభం నిలబడి ఉంది.
- రోడామిస్త్రీనగర్ లోని న్యూ డైమండ్ సీ బేకరీ వద్ద ఓ ఇంటిని ఆనుకుని ఓ స్తంభం ఉంది.
- సంజయ్‌గాంధీనగర్‌లోని గ్రిల్ పాయింట్ హోటల్ వద్ద స్తంభం పక్కకు ఒరిగిపోయి ఉంది.

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ



ర్యాలీలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

షాపూర్‌నగర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): విద్యాహక్కుల కోసం ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండలం ఎస్ఎఫ్ఐ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ర్యాలీ, ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో రీయింబర్స్‌మెంట్ వచ్చాక తిరిగి ఇస్తామని చెప్పి కళాశాలలు విద్యార్థుల నుంచి మొత్తం ఫీజును ముందుగా వసూలు చేస్తూ ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని రజనీకాంత్ అన్నారు. గిరిజన, దళిత, బీసీ, గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ధర్నాలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తిక్, ఉపాధ్యక్షుడు సుబ్బు, కుత్బుల్లాపూర్ మండల నాయకులు భగత్, రెహాన్, ఫెరోజ్, సాయిచరణ్, మల్లికార్జున్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న చెట్ల తొలగింపు



ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించిన దృశ్యం

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం అంబేడ్కర్ చౌరస్తా నుంచి చింతల్ వెళ్లే రోడ్డుకు ఎడమ వైపు పెట్రోల్ బంక్ సమీపంలో భారీ చెట్లు ఎండిపోయి వాహనదారులపై పడిపోయేలా ఉండేవి. అదే విధంగా కొన్ని చెట్ల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని, వాహనదారులపై పడే ప్రమా దం ఉందని పేర్కొంటూ ఆంధ్రజ్యోతి జూన్ నెలలో 'రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఎండిన చెట్ల మొద్దులు, భారీ చెట్లు ' అనే శీర్షికన కథనాన్ని ప్రచురించింది. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ఈ కథనానికి స్పందించారు. ఎండిన చెట్ల మొద్దులతో పాటు రోడ్డువైపు కూలేలా ఉన్న చెట్లను తొలగించేందుకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకొని బుధవారం వాటిని తొలగించారు.



బ్రాహ్మణ ఐక్య వేదిక ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న లీడ్ బ్యాంక్ మేనేజర్ తదితరులు

యువ పారిశ్రామికవేత్తలు బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

నిజాంపేట, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందించే ఋణాలను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రగతినగర్‌లోని పట్టాభిరామాంజనేయ ఆలయంలో బ్రాహ్మణ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నూతన వ్యాపారం, రుణ సదుపాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శివప్రసాద్ మాట్లాడుతూ, బ్యాంక్‌లు సమాజంలోని చిరువ్యాపారుల నుంచి పెద్ద పెద్ద వ్యాపారస్తుల వరకు రుణాలను అందించి వారి వ్యాపారాభివృద్ధికి పాటుపడుతున్నాయన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన బ్రాహ్మణ ఐక్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ ఏవీఆర్ మూర్తి మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు వారికి బ్యాంక్‌ల ద్వారా ఆర్థిక సహకారం అందించేందుకు బ్రాహ్మణ ఐక్యవేదిక ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పారిశ్రామిక బాధ్యులు మాధురి, పూర్వ లీడ్ బ్యాంక్ మేనేజర్ భుజంగరావు, ఎన్‌వీ సోమేశ్వర్లు,పి. శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, శిరీష, ఆనంద్‌కృష్ణ, జానకి,సురేంద్రనాథ్, పీవీఎస్ శాస్త్రి పాల్గొన్నారు.



లబ్ధిదారుకు చెక్కును పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీశ్ తదితరులు

రూ.33.59 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు చెందిన 94 మంది పేదలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో రూ.33.59 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. బుధవారం చింతల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, మాజీ కార్పొరేటర్లు కేఎం గౌరీశ్, జి.సురేష్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు మహ్మద్ రషీద్, డివిజన్‌ల అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, శంకరయ్య చెక్కులను పంపిణీ చేశారు.



దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రొ.జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ అధికారి ప్రభాకర్, మేనేజర్ లక్ష్మయ్య తదితరులు



కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు

తెలంగాణ సిద్ధాంతకర్తకు నివాళి

ఘనంగా ప్రొ. జయశంకర్ జయంతి

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కె.జయశంకర్ అని, తెలంగాణ ప్రజల యాదిలో ఆయన ఎపుడూ ఉంటారని పలువురు నాయకులు, అధికారులు పేర్కొన్నారు. బుధవారం ప్రొ.జయశంకర్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజుల రామా రం జంట సర్కిళ్ల పరిధిలోని కార్యాలయాల్లోను జయశంకర్ చిత్రపటానికి అధికారులు, సిబ్బంది నివాళులర్పించారు.



షాపూర్‌నగర్‌లో జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ వెంకటేష్‌గౌడ్ తదితరులు



గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో.. నివాళులర్పిస్తున్న డీసీ మల్లారెడ్డి, సిబ్బంది

చంపేస్తానని బెదిరిస్తున్నాడనే!

- రౌడీషీటర్ హత్యకు ప్రధాన కారణం
- విచారణలో నిందితుల వెల్లడి
- నలుగురి అరెస్టు, కత్తులు స్వాధీనం

జీడిమెట్ల, ఆగస్టు6 (ఆంధ్రజ్యోతి): రౌడీషీటర్ హత్య కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. 4 సెల్‌ఫోన్‌లు, కత్తులు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీల విషయంలో తలెత్తిన గొడవే కారణమని స్పష్టమైంది. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం సాయంత్రం బాలానగర్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, సీఐ నర్సింహ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా ప్రాంతానికి చెందిన మహమ్మద్ మహబూబ్(40) నగరానికి వలసొచ్చి ముషీరాబాద్‌లో నివాసముంటున్నాడు. ఇతడికి ఇద్దరు భార్యలు, తొమ్మిది మంది సంతానం ఉన్నారు. స్థానికంగా స్క్రాప్, రేషన్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించే వాడు. ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఇతనిపై రౌడీషీట్ ఉంది. పటాన్‌చెరులో జరిగిన ఓ హత్య కేసుతో పాటు మరో 13 కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నాడు. స్క్రాప్ వ్యాపారం చేసే ఎల్లమ్మబండకు చెందిన సయ్యద్ ఫజల్(48)తో ఇతడికి స్నేహం ఏర్పడింది. ఐదేళ్ల క్రితం ఫజల్ వద్ద రూ. 11 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే చంపేస్తానని కొన్నేళ్లుగా బెదిరిస్తున్నాడు. ఈక్రమంలో మహబూబ్‌ను హత్య చేయాలని ఫజల్ పథకం పన్నాడు. తన అన్నకొడుకు సయ్యద్ జహంగీర్(23)కు ఇదే విషయాన్ని చెప్పాడు. మాట్లాడుకుందాం రమ్మని మహబూబ్‌ను ఎల్లమ్మబండకు ఫజల్ పిలిపించాడు. బోరబండకు చెందిన రౌడీషీటర్ బాబా, ఉమర్‌లతో కలిసి మహబూబ్ చెప్పిన చోటుకు వచ్చాడు. అలాగే ఎల్లమ్మబండకు చెందిన ఆటో డ్రైవర్ షేక్ కరీమ్(23), బోరబండకు చెందిన ఆటో డ్రైవర్ షేక్‌అమీర్ (23)లతో కలిసి ఫజల్, జహంగీర్ వచ్చారు. హోటల్‌లో వచ్చి మహబూబ్ కూర్చోగా జహంగీర్ తాను తెచ్చిన కత్తితో తలపై దాడి చేశాడు. ఫజల్, కరీం, అమీర్‌లు కత్తులతో పొడిచి చంపేశారు. దీంతో మహబూబ్‌తో వచ్చిన ఇద్దరు అక్కడ నుంచి పారిపోయారు. ఆ తర్వాత నలుగురు నిందితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేసు నమోదు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు, బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు బుధవారం ఓ వైన్‌షాపులో నలుగురినీ అదుపులోకి తీసుకుని విచారించగా, తామే హత్య చేశామని అంగీకరించారు. వారి నుంచి కత్తులు, ఆటో స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

డబ్బుల విషయంలో గొడవ.. మహిళపై కత్తితో దాడి

హైదర్‌నగర్, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి): డబ్బులు విషయంలో తలెత్తిన ఘర్షణలో ఓ వ్యక్తి మహిళపై దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-7లో మణిమాల(53) కిరాణా దుకాణం నడుపుతుంది. అదే కాలనీలో నివసించే రాజేష్‌రెడ్డి(48) వంటమాస్టర్‌గా పనిచేస్తున్నాడు. తరుచూ మణిమాల దుకాణానికి వెళ్తూ ఉండటంతో ఆమె రాజేష్‌రెడ్డికి అప్పుగా కిరాణా సరుకులు ఇస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం రాజేష్‌రెడ్డి షాప్ వద్దకు రాగా తమకు ఇవ్వాల్సిన రూ.7000 ఇవ్వాలని నిలదీసింది. అప్పుడు అక్కడి నుంచి వెళ్లిపోయిన రాజేష్‌రెడ్డి కాసేపటి తర్వాత ఆమె ఇంటికి వెళ్లి ఘర్షణకు దిగాడు. కత్తితో దాడి చేయడంతో మణిమాల గొంతుకు బలమైన గాయాలయ్యాయి. ఇద్దరి మధ్య పెనుగులాటలో రాజేష్‌రెడ్డి చేతికి సైతం గాయాలు కాగా ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే మణిమాలకు తాను వేరే వ్యక్తి నుంచి రూ.50వేలు ఇప్పించానని, అవి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో దాడి చేసినట్లు పోలీసులకు రాజేష్‌రెడ్డి చెప్పినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి

- రాచకొండ సీపీ సుధీర్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 6(ఆంధ్రజ్యోతి):మహిళలు, యువతులను వేధించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, ఎలాంటి వేధింపుల గురించి అయినా బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. నేరుగా వచ్చి ఫిర్యాదు చేయలేని వారు, వాట్సాప్ నెంబర్ 8712662111 లేదా సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. రద్దీ ప్రదేశాలు, కళాశాలలు, స్కూళ్ల వద్ద పోకిరీలను పట్టుకునేందుకు మఫ్టీలో షీటీమ్స్ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గడిచిన రెండు వారాల్లో యువతులను వేధిస్తున్న 187 మంది పోకిరీలను పట్టుకున్నామని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషారాణి తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో వేధింపులకు గురిచేసిన పలువురిపై కేసులు నమోదు చేశామని, 133 మంది ఈవ్ టీజర్లకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా జూలై 16 నుంచి 31 వరకు రాచకొండ పరిధిలో 66 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 12,110 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాల బారిన పడకుండా కాపాడుకోవడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు.